

సమైక్యత, విమోచన వేడుకలు

నగర వ్యాప్తంగా తెలంగాణ సమైక్యత, విమోచనం పేర్లతో వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. కోర్టు ప్రాంగణంలో, మామునూరు టీఎస్ఎస్పీ నాలుగవ బెటాలియన్ భవనంలో, పోలీస్ శిక్షణ కళాశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించారు.

- సాక్షి నెట్‌వర్క్


సమైక్యత వేడుకల్లో పాల్గొన్న న్యాయవాదులు


మామునూరు: పీటీసీ పరేడ్ గ్రౌండ్‌లో..


టీఎస్ఎస్పీలో జెండాను ఆవిష్కరించిన కమాండెంట్ సింధుశర్మ


కాశిబుగ్గ: వెంకట్రామ జంక్షన్‌లో..


హన్మకొండ: బీజేపీ జిల్లా కార్యాలయంలో..


మడికొండలో కాంగ్రెస్ నాయకులు


హన్మకొండ చౌరస్తా: జెండాను ఎగురవేసిన ఉద్యమకారులు


హసన్‌పర్తి: వంగపహాడ్‌లో..

కార్మికుల సంక్షేమమే ధ్యేయం


కార్మిక భవన్‌కు భూమిపూజ చేస్తున్న చీఫ్ విప్

కాజీపేట అర్బన్: కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. 31వ డివిజన్‌లోని దీన్ దయాళ్ నగర్‌లో కార్మిక భవన్‌కు చీఫ్ విప్ ఆదివారం భూమి పూజ చేసి మాట్లాడారు. కార్మికుల పిల్లలకు స్కిల్ డెవలప్‌మెంట్‌కు కార్మిక భవన్‌లు వేదికగా నిలుస్తాయని చెప్పారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు మామిండ్ల రాజు, నెక్కొండ కవిత, గుంటి రజిత, కార్మిక నాయకులు మల్లేషం, భిక్షపతి, రాజు, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర శాంతికి వైదిక కార్యక్రమాలు దోహదం

హసన్‌పర్తి: సమాజంలో సుస్థిర శాంతి, సౌభాగ్యం నెలకొల్పడం, ధార్మిక భావనను పెంపొందించడానికి వైదిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ రాంనగర్‌కు చెందిన శ్రీభువనేశ్వర మాత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చింతగట్టులోని డీఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన బ్రాహ్మణ మేధోమథన కార్యక్రమంలో చీఫ్ విప్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక మట్టి విగ్రహాల పంపిణీ



హన్మకొండ చౌరస్తా: పర్యావరణ పరిరక్షణలో భాగంగా రామమ్ చిట్‌ఫండ్స్ ఆధ్వర్యంలో నగరంలోని చౌరస్తాలోని చిట్‌ఫండ్ కార్యాలయం వద్ద ఉచితంగా మట్టి వినాయకులకు ఆదివారం పంపిణీ చేసినట్లు చిట్‌ఫండ్ చైర్మన్ బన్న సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో చిట్‌ఫండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీరామోజు గిరిబాబు, సిబ్బంది సునీల్, యాదగిరి, శ్రీధర్, రాజశేఖర్, వినోద్‌కుమార్, శ్రీను, దీపక్, రవికుమార్, వేణు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ముమ్మాటికి విద్రోహమే



కేయూ క్యాంపస్: 1948, సెప్టెంబర్ 17న తెలంగాణకు జరిగింది ముమ్మాటికి విద్రోహమేనని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి అన్నారు. ఈమేరకు నల్లబ్యాడ్జీలు ధరించి, నల్ల జెండాలు పట్టుకొని కేయూ క్రాస్ వద్ద ఆదివారం నిరసన తెలిపారు. నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంజిత్‌కుమార్, శివకుమార్, శివాజీ, ప్రవీణ్, ముషారఫ్, గణేష్ పాల్గొన్నారు.



చరిత్రను వక్రీకరిస్తున్న ప్రభుత్వాలు



ఖిలా వరంగల్: తెలంగాణ రాజ్య విముక్తి కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాట చరిత్రను దోపిడీ ప్రభుత్వాలు వక్రీకరిస్తున్నాయని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఆరెల్లి కృష్ణ, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, మానవ హక్కుల వేదిక జిల్లా నేత బండి కోటేశ్వర్‌రావు విమర్శించారు. తెలంగాణ సమైక్యతను నిరసిస్తూ వరంగల్ రంగశాయిపేట జంక్షన్‌లో పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. నర్సింగం, రాజేందర్, జయ, బాబు, కృష్ణ, హరిబాబు, సాంబయ్య, అక్బర్ పాల్గొన్నారు.

భూస్వామ్య వ్యవస్థపై పోరాటం



నయీంనగర్: నిజాం, రజాకార్ల పాలనను అంతమొందించి, ఈ ప్రాంత ప్రజలను వెట్టి చాకిరి, సామాజిక అణిచివేత నుంచి విముక్తి చేసి పేదలకు భూమి పంపిణీ చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ గొప్ప పోరాట స్ఫూర్తిని తీసుకొని భూస్వామ్య వ్యవస్థపై పోరాడాలని ప్రజలకు సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా హనుమకొండ డబ్బాల్ జంక్షన్ నుంచి కేయూ మొదటి గేట్ వరకు ఆదివారం ర్యాలీ నిర్వహించారు.



ఇద్దరు దొంగల అరెస్ట్

హసన్‌పర్తి: చోరీలకు పాల్పడిన ఇద్దరు దొంగలను పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. నల్లగట్ట వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో వారిని పట్టుకున్నట్లు సీఐ తుమ్మ గోపి తెలిపారు. హనుమాన్‌నగర్ డబ్బాల ప్రాంతానికి చెందిన బానోతు నవీన్, గుండ్లసింగాకారిఋ చెందిన కేద్రి భిక్షపతి ఓ ముఠాగా ఏర్పడి పార్కింగ్ చేసిన వాహనాల నుంచి డీజిల్‌తో పాటు అర్ధరాత్రి తాళాలు వేసి ఉన్న ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్నారు.

క్వారీ గుంతలో పడి మహిళ మృతి

మడికొండ: కాజీపేట మండలం అమ్మవారిపేట శివారులోని క్వారీ గుంతలో పడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. మడికొండ ఎస్సై రాజబాబు కథనం ప్రకారం.. ఖిలావరంగల్ మండలం అల్లీపురం గ్రామానికి చెందిన ముప్ప శశిరేఖ(55) మూడేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం అమ్మవారిపేటలోని క్వారీ గుంతలో పడి మృతి చెందింది.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

హన్మకొండ చౌరస్తా: విద్యుదాఘాతంతో ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి గ్రామానికి చెందిన నమిండ్ల ప్రేమ్‌సాగర్ ప్రాణాలు కోల్పోయిన ఘటన కేయూ మొదటి గేటు సమీపంలోని నగరవీధిలో చోటు చేసుకుంది.

వైభవంగా విశ్వకర్మ మహాయజ్ఞం

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో 'విశ్వకర్మ' యజ్ఞ మహోత్సవాన్ని హనుమకొండ చౌరస్తాలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరాటంకంగా సాగిన యజ్ఞంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొని దైవశిల్పి విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం బాధ్యులు పానుగంటి శ్రీధర్, పానుగంటి వెంకటరమణ, శ్రీరామోజు జలేందర్, ప్రవీణ్, దిలీప్, వినయ్, జగన్, రత్నాకర్, గుగ్గిళ్ల హరికృష్ణ, పెండోట చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రశాంతత


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రమేష్, తదితరులు

హసన్‌పర్తి: ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. 56వ డివిజన్ సప్తగిరికాలనీ, గోపాలపురం, రామారం గ్రామాల్లో శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కార్పొరేటర్లు సిరంగి సునీల్‌కుమార్, జక్కుల రజిత, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రుద్రోజు మణీంధర్‌నాథ్, అటికం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మడికొండలో విరాట్ విశ్వకర్మ మహాయజ్ఞం


మహాయజ్ఞంలో పాల్గొన్న విశ్వకర్మలు

మడికొండ: మడికొండలో శ్రీజగత్ మహామునీశ్వర విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ మహాయజ్ఞాన్ని ఆదివారం ఉదయం నిర్వహించారు. గ్రామంలోని వేణుగోపాల స్వామి గుడి వద్ద జెండా ఆవిష్కరించి అనంతరం, దేవాలయ ప్రాంగణంలో పూజారి బండ్లోజు దేవేంద్రచారి మంత్రోచ్ఛరణల మధ్య మహాయజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఉద్దండి చంద్రమూర్తి, అధ్యక్షుడు కడార్ల పూర్ణచందర్, ఉపాధ్యక్షుడు దుప్పెల్లి విక్రమ్, ప్రధాన కార్యదర్శి కందుకూరి బాలరాజు, కోశాధికారి పత్తిపాక ఉపేంద్రచారి, సహాయ కార్యదర్శి రంగు రాజేశ్వర్‌రావు, కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, సారంగం, పరమేశ్వరచారి, సతీష్‌కుమార్, నరేందర్, సత్యనారాయణ, రాఘవచారి, శ్రీకాంత్, బేరింగ్ రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









క్లుప్తంగా

మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన



వరంగల్: వరంగల్ దేశాయిపేటలోని ఒయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ఉద్యోగాలకు ఎంపికైన వారికి వరంగల్ మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వర్‌రావు నియామక పత్రాలు అందించారు. ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర నేత, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పర్యవేక్షించారు.

బతుకమ్మ విగ్రహ ఏర్పాటు పనులు ప్రారంభం



మామునూరు: ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశాల మేరకు ఖిలా వరంగల్ మండలం అల్లీపురం గ్రామ బొడ్రాయి సమీపంలోని గుడికుంట కట్ట వద్ద బతుకమ్మ విగ్రహ ఏర్పాటు పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పోతుగంటి రాజశేఖర్ ఆధ్వర్యంలో 44వ డివిజన్ అధ్యక్షుడు దోపతి జయపాల్‌రెడ్డి, కాజీపేట రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ కంకణాల సంపత్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై పనులను ప్రారంభించారు.

మాదిగలకు ఇచ్చిన మాటను నిలుపుకోవాలి

హన్మకొండ: ఎస్సీ వర్గీకరణపై మాదిగలకు ఇచ్చిన మాటను బీజేపీ నిలుపుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకుడు వేల్పుల సూరన్న డిమాండ్ చేశారు. హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం కూడలిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో చేశారు.

విద్యార్థుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

కేయూ క్యాంపస్: కేయూ విద్యార్థుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ సూచించారు. పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని, వీసీ, రిజిస్ట్రార్లను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో దూరవిద్య ఆవరణలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలు ఆదివారం 12వ రోజుకు చేరుకున్నాయి.

ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

హన్మకొండ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టిన రోజును పురస్కరించుకుని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆదివారం వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించారు.

హనుమకొండ చౌరస్తాలో..

హన్మకొండ చౌరస్తా: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 73వ జన్మదిన వేడుకలను హనుమకొండ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 73 కిలోల భారీ లడ్డూను అభిమానులకు పంపిణీ చేశారు. అలాగే, భద్రకాళి దేవాలయంలో రాకేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

ప్రధాని మోదీ పేరిట పూజలు

హన్మకొండ కల్చరల్: దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని భద్రకాళి దేవాలయంలో బీజేపీ నేత, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కాంగ్రెస్ విజయభేరికి తరలిన ప్రజలు



హన్మకొండ చౌరస్తా: హైదరాబాద్‌లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన విజయభేరి సభకు కాంగ్రెస్ నాయకుడు ఆనంద్‌మోజెస్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆదివారం తరలివెళ్లారు. 7వ డివిజన్ కంచరకుంటలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ వద్ద ఆనంద్‌మోజెస్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.

బీజేపీలో చేరిక



ఖిలా వరంగల్: వరంగల్ 33వ డివిజన్ కరీమాబాద్ రోడ్డుపై బీజేపీ జిల్లా నేత చిలువేరు రాజేందర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆదివారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ ఆహ్వానించారు.

హెడ్ కానిస్టేబుల్ జయరాజ్‌కు నంది అవార్డు

మడికొండ: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న జయరాజ్‌కు కాకతీయ నంది అవార్డును వరంగల్‌కు చెందిన కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రదానం చేశారు.





